# ఏర్పరచుకొనబడినవారు

# (1:3, 4)

కొంత కాలం క్రిందట 71 ఏండ్ల ప్రాయంలో ఒక స్త్రీ ఫ్లోరిడాలోని పశ్చిమ పామ్ బీచ్‌లో చనిపోయింది. ఆమె పోషకాహారం లోపంవల్ల చనిపోయినట్టు పేపరులో వచ్చింది. మరణ సమయమందు ఆ స్త్రీ కేవలం ఏభై పౌన్ల బరువు మాత్రమే ఉంది.

ఆమె కష్టమైన జీవితం జీవించినట్టుంది. ఆమె యిల్లు వర్ణించలేనంత మురికిగా ఉన్నట్టు అధికారులు కనుగొన్నారు. అన్నం అడుగుకొనడానికి ఆమె తన పొరుగువారి యిండ్ల దొడ్డి గుమ్మంవైపు వస్తూ ఉండేదని పొరుగువారు చెప్పారు. ఆమె వస్త్రాలు ధర్మ సంస్థనుండి వచ్చాయి. తన జీవితంలో దరిద్రురాలిగా ఉండిన స్త్రీ కడకు కష్టమైన ప్రయాణానికి చేరినట్టనిపించింది.

పనికిరాని వస్తువులుగల ఆమె యింటిని శోదా చేస్తుండగా, పోలీసు అధికారులకు రెండు తాళాలు లభించాయి. స్థానికంగా ఉన్న రెండు బ్యాంకుల్లోని రెండు సేఫ్ డిపాజిట్ల వద్దకు అవి వారిని నడిపించాయి. ఆ యినుప పెట్టెలలో అధికారులు ఒకదాన్ని తెరిచినప్పుడు ఏడువందల కంటె ఎక్కువైన స్టాక్ సర్టిఫికెట్లు సెక్యూరిటీలు 2,00,000 డాలర్ల డబ్బు ఉన్నట్టు కనుగొన్నారు. రెండవ పెట్టెలో కేవలం 6,00,000 డాలర్లు డబ్బు మాత్రమే ఉన్నట్టు కనుగొన్నారు. ఆ స్త్రీ అన్నం అడుక్కొని తిన్నది, అరువు బట్టలను కట్టుకున్నది, ఆమె ఆస్థి విలువ 10,00,000 డాలర్లకు మించినదైయుండినా, ఆకలికి అలమటించి చచ్చింది.[1]

ఫ్లోరిడాలోని ఆ స్త్రీ తన భౌతిక వనరుల విషయంలో ఏమి చేసిందో, విస్తారమైయున్న ఆత్మ సంబంధమైన తమ వనరుల విషయంలో అలాగే చేయబూనిన క్రైస్తవులకు పౌలు ఎఫెసీయుల పత్రికను వ్రాశాడు - మంచిగా వినియోగించుకొనడంలో వారు తప్పిపోతున్నారు. నేటి క్రైస్తవులు సయితం అదే పొరపాటు చేయవచ్చు. క్రీస్తునందు మనకు బ్రహ్మాండమైన సొత్తులున్నాయి. మరియు ఏ క్రైస్తవుడును ఆత్మ సంబంధంగా పోషణలేనివాడో, లేక వ్యర్థం చేసేవాడో ఎన్నడూ కాకూడదు. దేవుడు ప్రసాదించిన దానిని కేవలం మనం సద్వినియోగం చేసుకోవలసినవారమైయున్నాం.

పరిమితులు లేని పరలోక సంబంధమైన దేవుని నిధులను ఎఫెసీయుల పత్రిక స్థిరపరచుతోంది. ఆత్మ సంబంధముగా క్రైస్తవులు తమ అవసరాల విషయంలో లోటు చేయబడలేదని ఈ పత్రిక ప్రదర్శిస్తుంది. దేవునియందు నమ్మశక్యం కానంత ధనవంతులమై యుండునట్లు, దేవుని పిల్లలంగా అవి మనకు లభ్యమౌతాయి. మనయందు ఉంచిన "దేవుని కృపామహదైశ్వర్య"మని పౌలు వాటిని వర్ణించాడు (1:7బి, 8).

దేవుని ఐశ్వర్యం యొక్క లెక్కను క్రైస్తవులు తీసుకోవలసిందన్నట్టు ఎఫెసీ. 1:3-14 పలుకుతుంది. ఆదిమ గ్రీకులో, 3నుండి 14 వచనాలవరకు పొడిగించబడిన ఒకే ప్రతిపాదన చేయబడింది. గతము (3నుండి 6ఎ వచనాలు), ప్రస్తుతము (6బినుండి 11 వచనాలు), భవిష్యత్తు (12నుండి 14 వచనాలు)లను చుట్టి వచ్చునంతగా దేవుని స్తుతి విజయోత్సవపు ధ్వనిగా లెక్కించబడుతుంది.

ఆనందాతిశయంగా స్తుతించే పౌలు యొక్క రెండు వచనాల మీదికి మన దృష్టిని మళ్లించుదాం:

> మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తునందు పరలోకవిషయములలో ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను. ... మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాదివేయబడక మునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను (1:3, 4).

ఈ లేఖన భాగం శాశ్వతమైన సత్యాన్ని తెలిపింది: క్రీస్తునందున్నవారికి సాధ్యమైన ప్రతి ఆశీర్వాదాన్ని దేవుడు అనుగ్రహించాడు. క్రీస్తునందు నీకు ఏమి ఉంది? దేవుడు ఇవ్వవలసినదంతా నీకు ఉంది!

## తన సొంత యిష్టప్రకారమే దేవుడు మనకు ఆశీర్వాదములనిస్తాడు

పౌలు మాటలు దేవుని స్తుతించేలా క్రైస్తవులకు పిలుపునిస్తాయి: "జగత్తుపునాది వేయబడక మునుపే ఆయన మనలను క్రీస్తులో ఏర్పరచుకొనినందున,[2] మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక, ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను" (3 వ.). భూమి ఉనికిలో లేకముందు, తన ప్రేమను అక్షరార్థంగా, "పరలోక విషయంలో" తన ఐశ్వర్యాన్ని క్రైస్తవులతో పంచుకోవాలని దేవుడు కోరుకున్నాడు. తన ప్రేమను వెల్లడి పరచునట్టును, యితరులతో తన ఐశ్వర్యాన్ని పంచుకొనునట్టును దేవుని స్వభావము ఆయనను ప్రేరేపిస్తుంది.

దేవుని సొంత స్వేచ్ఛా చిత్తమే, తన స్వరూపంలో తనకు కుమారులను, కుమార్తెలను సృజించుకోవాలని తీర్మానించుకుంది. ఆయన నామాన్ని స్మరించుతూ, ఆయన యింటిని పంచుకొంటూ, ఆయన్ను ప్రేమిస్తూ, ఆయనతో కూడ ఉండడంతో ఆనందించగల సామర్థ్యాన్ని ఆయన వారికి యివ్వనుద్దేశించాడు. ఆయన ఏర్పాటును గూర్చి పరలోక సంబంధమైన పరిధికి దేవుడు మొదటిగా తెలిపినప్పుడు, కలిగిన రియాక్షన్ను (ప్రతిచర్యను) ఊహించడానికి డబ్ల్యూ. ఫిలిప్ కెల్లర్ యొక్క వర్ణన మనకు సహాయపడుతుంది:

> మానవ జీవులమైన మనము నిర్ధారణ చేసికోగలిగినంత మట్టుకు, దేవుని ఆలోచనా మండలిలో వచ్చిన ఆలోచనలన్నిటిని మించి యిది బహు సాహసంగా ఉద్భవించిన

ఆలోచనయై ఉంటుంది. మరియు ఆ సంకల్పము తెలియబడినప్పుడు, నిత్యత్వం యొక్క మహా విశాలానికి అడ్డంగా, మహా ఆనందపు అల వేగంగా ఊడ్చుకొంటూ పోయి ఉంటుందని మనం నిశ్చయత కలిగియుండవచ్చు. అలాటి ఒక ఏర్పాటును గూర్చి అటు దేవదూతలేగాని, పరిచారకులైన ఆత్మలేగాని ఎన్నడు కల కనికూడా ఉండకపోవచ్చు.

> తనను తాను తిరిగి ఉత్పత్తి చేసికొనడానికి దేవుడు తీర్మానంగలవాడైయున్నాడు.
>
> కుమారత్వంతో తనవంటి యితరులను ఆయన ఉనికిలోనికి తేనైయున్నాడు.
>
> పరలోక సంబంధమైన తన యింటిని తన సొంత శీలమందు రూపింపబడిన స్వేచ్ఛా చిత్తపు జీవులతో నింపాలనేది ఆయన ఉద్దేశమై ఉంది.
>
> ఆనందంతో నిత్యత్వాన్ని అనుభవించ హక్కు కలిగియుండి, వారసులుగాను, తన కుమారుడైన క్రీస్తుతో సహా వారసులుగాను వారు ఉంటారు.
>
> ఆ ఆలోచన కుమారుడైన దేవునికి బ్రహ్మాండమైన పులకరింపుగా ఉండి యుండవచ్చు. నిత్య ఆనందాన్ని తనతో పంచుకొనే సహోదర సహోదరీలు యిప్పుడు అతనికి ఉంటారు. ఆయన యికను ఏ మాత్రము ఒకే కుమారుడైయుండడు. అది సవాలుతో కూడిన ప్రయాసయై ఉంటుంది. అది ముగియువరకు దాన్ని కొనసాగించే బాధ్యత ఆయన మీద పడుతుంది.[3]

మనలను కుమారులనుగాను, కుమార్తెలుగాను స్వీకరించడానికి దేవుడు యిష్ట పూర్వకంగా కోరుకున్నాడు. క్రీస్తునందు దేవుడు మనలను తనకు కుమారులనుగా స్వీకరించాలనే ఆయన ఉద్దేశంతో మరి నీవు ఏమి చేయబోతావు?

దానికంటె తక్కువ దానికి మనం స్థిరపడవచ్చా? దేవుడు మనలను తన కుమారులుగా స్వీకరించాలనే భావనను నీవు తగ్గించి విలువ కట్టవచ్చు. వాస్తవానికి, అనేక మంది జనులు దీన్ని చేస్తున్నారు. ఆథర్ సి. ఎస్. లూయిస్ యిలా చేశాడు. సంవత్సరాల తరబడి నాస్తికుడుగా లూయిస్ తనను తాను గుర్తింపజేసుకున్నాడు. ఆ ఆంగ్ల ఆచార్యుడు తన జీవితంలో దేవునికి చోటియ్యలేదు. అయితే జీవితపు చివరి భాగంలో అతడు మార్పునొందాడు. ఒకప్పుడు తక్కువకే స్థిరపడిన ఒకడిగా ఉన్న దృష్టిలో, యిప్పుడు విశ్వాసిగా అతడు యిలా వ్రాశాడు:

> అనంతమైన ఆనందం మనకు అనుగ్రహింపబడుతున్నప్పుడు, సముద్రపు సెలవు దినం గడిపేలా అవకాశం యివ్వబడుతుందంటే అర్థం తెలియని విద్యలేని బాలుడిలా, పేదల యిండ్లుగల వీధిలో మట్టి కుప్పలను చేసికున్నట్టు, త్రాగుడు, కామవిలాసం, (మృగ) వాంఛలతో అవివేకంగా ఉండే పూర్ణ హృదయం లేని జీవులం మనం. మనం చాలా సులభంగా సంతోషపడతాం.[4]

పరలోకపు గవిని ఎవరికొరకు తెరువబడగలదో ఆలాటి కుమారులు కుమార్తెలకొరకు దేవుడు వెదకుతున్నాడు. మనకు కోరుకునే అవకాశమియ్యబడింది; మనం తక్కువదానిలో స్థిరపడవచ్చు. అనేకులు అలాగే చేస్తారు.

మరోవైపు, దేవుని యొక్క అతి శ్రేష్ఠమైనదాన్ని మనం అంగీకరింపవచ్చు. ఆయన ఉద్దేశం మనలను దత్త స్వీకారం చేసుకొని తన పిల్లలుగా చేసుకోవాలని, తన ఐశ్వర్యానికి మనలను వారసులుగా చేసుకోవాలని, తన స్వరూపాన్ని మనలో తీసుకొని రావాలని, మరియు పరలోకాన్ని నిత్యము మనతో పంచుకోవాలని. (దీనికే క్రీస్తునందు దేవుని

ఉన్నతమైన పిలుపు యివ్వబడింది).

ఒక క్షణంసేపు ఆలోచించు. దీనంతటిలో నీవు ఎక్కడ ఉన్నావు? నీవు తక్కువ దానికే స్థిరపడిపోతున్నావా? తన బిడ్డగా నిన్ను చేసికొని, పరలోకపు ఐశ్వర్యాన్ని నీకు యివ్వాలనే దేవుని కోర్కె నిన్ను ఆశ్చర్యపరచేదిగా ఉందా? అది నీ జీవితానికి సంభవించాలని నీవు వాంఛించడం లేదా?

## తన దీవెనలను దేవుడు తన మార్గంలోనే ప్రసాదిస్తాడు

ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును దేవుడు "క్రీస్తునందే" ప్రసాదిస్తాడు. "క్రీస్తునందు"[5] లేక, దానికి సమానమైన పద ప్రయోగం ఎఫెసీ పత్రికలో ఇరవైకంటె ఎక్కువ సార్లు వస్తుంది. ఈ ఆరంభ వచనాలలో పౌలు దానిని ప్రధానంగా వినియోగించాడు:

> క్రీస్తునందు విశ్వాసులైనవారు (1 వ.).
> క్రీస్తునందు ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదము (3 వ.).
> క్రీస్తునందు మనము పరిశుద్ధులము, నిర్దోషులము (4 వ.).
> క్రీస్తునందు కృప ఉచితంగా అనుగ్రహింపబడింది (6 వ.).
> క్రీస్తునందు విమోచనము మరియు పాపక్షమాపణ యివ్వబడింది (7 వ.).
> క్రీస్తునందు ఏర్పరచుకొనబడినవారు (9 వ.).
> క్రీస్తునందలి మన వారసత్వానికి అభయంగా మనం ముద్రింపబడ్డాం (13 వ.).

స్థిరపరచబడిన ఈ వాస్తవాలు క్రీస్తునందున్న ప్రాధాన్యతను స్థిరపరుస్తాయి.

దాన్ని మనమెరిగిన ఒకదానితో పోల్చినట్టయితే, క్రీస్తునందుండడం అనేదాన్ని మరి ఎక్కువగా అభినందించేవారమే. "క్రీస్తులో" అనే మాటల స్థానంలో, "కుటుంబంలో" అనే పదాన్ని ఉంచుదాం. నీవు ఒక కుటుంబానికి జన్మవలనగాని, వివాహము, లేదా దత్త స్వీకారమువలనగాని చెందినవాడవైతే, దాని అర్థమేమి?

నీవు "కుటుంబంలో" ఉన్నట్టయితే, నీకు కొన్ని ప్రత్యేకావకాశాలు ఉంటాయి. నేను నా యింటి గుమ్మంలోనికి వచ్చేటప్పుడు, "నిన్నెవరు లోనికి రానిస్తారు?" అని ఎవరే నిన్ను అడుగరు. నా భార్య సల్లే, నన్ను ఒక చొరబాటుదారునిగా భావించదు. నన్ను గుమ్మంలోనుండి బయటికి త్రోసివేయడానికి నా కుమారుడు నాపై బలప్రయోగం చేయడు. నా కుమార్తె పోలీసును పిలువదు. నేను నా కుటుంబంలో ఉన్నాను గనుక ఆ యింటికి చెందినవాడనైనట్టు నన్ను అందరు ఎరుగుదురు. కుటుంబంలో ఉండడంలో, ప్రత్యేకానుకూలతలు, బాధ్యతలు, ఎదురు చూచే కార్యాలు అనేవి అందులో భాగమైయుంటాయి.

"క్రీస్తునందు" ఉండడమంటే, నీవు ఆయనకు చెందినవాడవని భావం. నీవు ఆయనతో ఏకమైయున్నావు. క్రీస్తునందు ఉండడంలోగల ప్రత్యేకానుకూలతలు, బాధ్యతలు, ఎదురు చూచే కార్యాలు అన్నీ నీకు చెందినవైయుంటాయి. దేవుడు తన రాజ్యంలో ఒక స్థానమిచ్చినప్పుడు పరలోకపు నడవ (మెట్లు) గుండా అది దిగ్భ్రమ కలిగించే తరంగాలను పంపదు. క్రీస్తులో ఉండడం అనేదానితో అది వస్తుంది. నీలో నివసించడానికి దేవుడు

తన ఆత్మను పంపినందుకు దేవదూతలు మూర్ఛిల్లి పడిపోరు. క్రీస్తులో ఉండడంతో అది కూడా వస్తుంది. దేవుడు నీ పాపాలన్నిటిని క్షమించడానికి ఎవడును ఆయనకు అంతరాయం తెలుపడు. క్రీస్తులో ఉండడంతో అది కూడా వస్తుంది.

భూమిమీద నీ జీవితం ముగిసిన తరువాత, దేవుని నిత్య గృహంలో నీకు ఎందుకు స్థలమియ్యబడుతుందోయని ఎవరూ ఆశ్చర్యపడరు. క్రీస్తులో ఉండడంతో అది వస్తుంది. క్రీస్తునందు పాపక్షమాపణ, దేవుని బిడ్డగా స్వకరించబడడం, పరిశుద్ధాత్మ అను వరం, నిత్య జీవమును గూర్చిన నిరీక్షణ, పరిశుద్ధత, నీతి, మంచితనం, మహిమ, బలము, దృఢముగానుండడం, సమాధానము, శక్తి, దేవుని ఐశ్వర్యములో మిగిలినవన్నియు నీకు సొంతమైయుంటాయి. ఈ ఆధిక్యతలన్నీ బహు వింతగా వినిపించాయి, కదూ? క్రీస్తులో ఉన్న వ్యక్తి పొంద వచ్చినవన్నీ వర్ణనాతీతమై ఉంటాయి!

క్రీస్తునందు వీటన్నిటిని నేను కలిగినవాడనైయుంటే, కొన్నిసార్లు దోషారోపణలతో నేను యింకను పెనుగులాడనేల? పరిశుద్ధుడను, నీతిమంతుడనుగా ఉంటాను? నేను యింకను పాపం ఎందుకు చేస్తాను? నేను దేవుని బిడ్డనని లేఖనాలు అంటున్నాయి, అన్నిసార్లు తప్పక నేను అలా ప్రవర్తించను. తరచుగా నేను “నన్ను” మొదటిగా పెట్టుకుంటాను. నన్ను నేను, మరియు యితరులను దిగజార్చుతూ ఉంటాను.

ఇటీవల, కొద్దిమంది పురుషులతో బైబిలు స్టడీ చేశాను. మేమందరం మా ప్రశ్నలను, అక్కరలను వ్యక్తపరచాం. ఈ ఆలోచనతో బహు ఎక్కువ మంది క్రైస్తవులు పోరాడుతూ ఉంటారనే ముగింపుకు ఆ చర్చలో వచ్చి చేరుకున్నాం: “నాలో ఏదో తప్పు జరుగుతూ ఉండాలి. క్రైస్తవ్యం యితరుల జీవితాలకు సరిగానే పనిచేస్తుంది గాని, నేను ప్రభువుతో నడిచే నడకలో దృఢత్వము (లేక కుదురుబాటు) పెంపొందుతున్నట్టు నాకు కన్పించుట లేదు” అనే భావనను కడకు వ్యక్తపరిచాం.

పెద్దలు, తల్లిదండ్రులు, సంవత్సరాల తరబడి క్రైస్తవులుగా ఉన్నవారితో సహా ఎక్కువ మంది క్రైస్తవులు తమ్మును తాము యిలాటి ప్రశ్నలు అడుగుకుంటారు. ఈ విధంగా నేను ఆలోచించేటప్పుడు, రెండు ఆలోచనలు నాకు సహాయం చేస్తాయి.

**ప్రాథమికమైనవాటి వద్దకు తిరిగి వెళ్లు.** నేను నా గుర్తింపును తిరిగి స్థాపించుకోవలసి ఉంటుంది. నేను దేవుని బిడ్డను. క్రీస్తు ద్వారా దేవుడు నన్ను తన బిడ్డగా చేసికొన్నాడు. అలాగే ఉండమని ఆయన నన్ను కోరుతున్నాడు. నేను “క్రీస్తునందున్నట్టు” నన్ను నేను తిరిగి దృఢపరచుకోవలసి ఉంటుంది. గలతీ. 3:26, 27 యిలా అంటుంది: “యేసు క్రీస్తునందు మీరందరు విశ్వాసమువలన దేవుని కుమారులైయున్నారు.” అది ప్రాథమిక మైనది. క్రీస్తునందలి విశ్వాసంతో నేను కార్యం జరిగించి క్రీస్తులోనికి నేను బాప్తిస్మం పొందియున్నట్టయితే, అప్పుడు నేను క్రీస్తులో ఉన్నాను. క్రీస్తులో, ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును నాదే.

**ప్రాథమికమైనవాటిని ఉపయోగించు.** నా విషయంలో నేను నిరాశపడినప్పుడు, ప్రాథమికమైనవాటిని అలక్ష్యం చేసినట్టు తరచుగా నేను జాడకట్టగలను. ఫ్లోరిడాలోని ఆ “పేద” స్త్రీవలె, నేను నా సొత్తును సద్వినియోగం చేసికొనకపోయి ఉండవచ్చు. అది ఆత్మ సంబంధమైన ఆకలి చావుకు నన్ను గురి చేస్తుంది. ప్రాథమికమైనవాటిలో (1) దేవుని

వాక్యం – చదవడం, దాన్ని కంఠస్థం చేయడం; (2) ప్రార్థన–దేవునితో క్రమబద్ధమైన ఐక్యత కలిగియుండడం; (3) సేవ – రాజ్యపు పనిలో వ్యక్తిగతంగా పాల్గొనడం; మరియు (4) సహవాసం – సహ క్రైస్తవులతో కూడా జీవితాన్ని పంచుకొనడం.

అవును, అప్పుడప్పుడు మనం ఎవరిమో ఒకరికొకరం గుర్తు చేసికోవలసి ఉంటుంది. మనం నిరాశపడినప్పుడు, 1:3–14ను మనం ఎవరిమో స్థిరపరచుకొనడానికి ఉపయోగించుకోవచ్చు. ఇప్పుడు నీవు దాన్ని చేస్తావా? నీవెవరివో నీకు నీవే జ్ఞాపకం చేసికో "నేను దేవునిచే ఏర్పరచబడినవాడను ఆయన యెదుట నేను పరిశుద్ధుడను నిర్దోషిని. నేను క్షమింపబడినవాడను. నేను క్రీస్తు రక్తముచే విమోచింపబడినవాడను. నాకు పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడ్డాడు. నేను క్రీస్తునందున్నాను గనుక, నిత్య స్వాస్థ్యము నాకు ఉత్తరవాదంగా లేక అభయంగా యివ్వబడింది!"

## ముగింపు

అమెరికాలోనే హెట్టీ గ్రీన్ అనే ఆమె బహు భయంకరమైన లోభిగా పిలువబడింది. 1916లో ఆమె చనిపోయినప్పుడు, పదికోట్ల డాలర్ల ఆస్తిని విడిచిపెట్టి వెళ్లింది. తనకున్న మూలాధారాలను ఆమె ఉపయోగించుకొనలేదు. నీళ్లు వేడి చేయడానికయ్యే ఖర్చు మిగల్చాలని, ఆమె బ్రేక్‌ఫాస్ట్‌కు ఓట్లుతో చేసిన చల్లటి భోజనమే కావాలని కోరేది. తన సొంత కుమారుడు తీవ్రంగా కాలునందు గాయపడినప్పుడు, ఉచితంగా వైద్యం చేసే శిబిరాన్ని కనుక్కునేవరకు అతనికి చికిత్స చేయించడం ఆలస్యం చేసింది. కడకు ఆ బాలుడు తన కాలు పోగొట్టుకున్నాడు. హెట్టీ బహు తెలివితక్కువ జీవితాన్ని జీవించింది. తన లోభత్వపు బుద్ధి తన సొత్తును సరిగా ఉపయోగించుకొనకుండ చేసింది.[6]

దేవుడు క్రీస్తునందు అనుగ్రహించేదాన్ని వద్దన్నా, లేక దాన్ని సద్వినియోగం చేసుకోలేక పోయినా ఎంత బుద్ధిహీనమైయుంటుందో! ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదాన్ని దేవుడు నీకు యివ్వాలనుకుంటున్నాడు. ఆయన ప్రసాదించే దానినుండి తొలిగిపోకు.

---

సూచనలు

[1]Charles R. Swindoll, *Improving Your Serve: The Art of Unselfish Living* (Waco, Tex.: Word Books, 1981), 49-50. [2]"ఏర్పరచుకొనెను" అనేదానికి గ్రీకు పదం *eklego*లోనుండి "ఏరుకొను, ఏరి ఎత్తికొను అని దాని భావం." దేవుడు తనకు తానుగా చేసిన విషయాన్ని మధ్య స్వరం సూచిస్తుంది. [3]W. Phillip Keller, *Rabboni ... Which Is to Say Master* (Old Tappan, N.J.: Fleming H. Revell Co., 1977), 17-18. [4]C. S. Lewis, quoted in Max Anders, *The Good Life: Living With Meaning in a "Never-Enough" World* (Dallas: Word Publishing, 1993), 17. [5]ఎడ్డీ క్లోయర్, అనుబంధం 3 చూడు: "క్రీస్తునందు అనే పద ప్రయోగం," "సంఘము" కొరకైన దేవుని నమూనా (Searcy, Ark.: Resource Publications, 1993), 146-65. [6]John MacArthur, Jr., *Ephesians*, The MacArthur New Testament Commentary (Chicago, Ill.: Moody Press, 1986), vii.